# ٧ ـ كِتَابُ السَّفَرِ

# 7. ప్రయాణ ప్రకరణం

**166వ అధ్యాయం**

## ١٦٦ ـ بَابُ اسْتِحْبَابِ الْخُرُوجِ يَوْمَ الْخَمِيسِ أَوَّلَ النَّهَارِ

## గురువారం రోజు ఉదయం ప్రయాణం మొదలు పెట్టడం అభిలషణీయం

٩٥٦ ـ عن كعبِ بنِ مالكٍ رَضِيَ اللهُ عنهُ، أنَّ النبيَّ ﷺ خَرَجَ في غَزْوَةِ تَبُوكَ يَوْمَ الخَمِيسِ وكَانَ يُحِبُّ أَنْ يَخْرُجَ يَوْمَ الخَمِيسِ. متفقٌ عليه. وفي روايةٍ في «الصحيحين»: لَقَلَّما كَانَ رَسُولُ اللهِ ﷺ يَخْرُجُ إلَّا في يَوْمِ الخَمِيسِ.

956. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తబూక్ దండయాత్ర కొరకు గురువారం రోజు బయలుదేరారు. ఆయన గురువారం రోజు ప్రయాణం చేయటాన్ని ఇష్టపడే వారు. *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీ - ముస్లింలలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (సల్లం) గురువారానికి బదులు వేరేదినాల్లో ప్రయాణించటం బహు అరుదుగా జరిగేది.

*(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం)*

٩٥٧ ـ وعن صَخْرِ بنِ وَدَاعَةَ الغامِدِيِّ الصَّحَابِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أنَّ رَسُولَ اللهِ قَالَ: «اللَّهُمَّ! بَارِكْ لأُمَّتي في بُكُورِها» وَكَانَ إذا بَعَثَ سَرِيَّةً أَوْ جَيْشاً

957. హజ్రత్ సఖ్ర్ బిన్ వదాఅ గామిదీ సహాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) "దేవా! నా అనుచర సమాజం వేకువజాములో (చేసే ప్రయాణంలో) శుభాన్ని అవతరింపజేయి" అని ప్రార్థించారు. ఆయన ఏదయినా సైనిక

بَعَثَهُم مِنْ أَوَّلِ النَّهَارِ. وَكَانَ صَخْرٌ تَاجِراً، فَكَانَ يَبْعَثُ تِجَارَتَهُ أَوَّلَ النَّهَارِ، فَأَثْرَى وَكَثُرَ مَالُهُ. رواه أبو داود والترمذيُّ وقال: حديثٌ حسن.

పటాలాన్ని గాని లేదా సైనిక దళాన్ని గాని పంపినప్పుడు దాన్ని వేకువజామునే పంపేవారు.

ఈ హదీసును తెలియజేసిన సఖ్ర్ (రజి) స్వయంగా ఓ వ్యాపారి. ఈయన కూడా తన వ్యాపార సామగ్రిని వేకువ జాములోనే రవాణా చేసేవారు. (దైవప్రవక్త (సల్లం) ప్రార్థన) ఫలితంగా ఆయన గొప్ప ధనికులయ్యారు. ఆయన సంపద వృద్ధిచెందింది.

*(అబూ దావూద్, తిర్మిజీ, హసన్)*

*(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం, సుననె తిర్మిజీలోని వాణిజ్య అధ్యాయాలు)*

## ముఖ్యాంశాలు

ప్రయాణంగాని, వస్తు రవాణాగాని వేకువ జాములో మొదలయితే, అది లాభదాయకంగానూ, శుభకరంగానూ ఉంటుందని పై హదీసుద్వారా బోధపడుతోంది. ఆ సమయంలో మనుషులు తాజాగా, హుషారుగా ఉంటారు. పనిచేసే శక్తి, ఓపిక వారిలో పుష్కలంగా ఉంటాయి. అందుకనే ఆ సమయంలో చేసేపనులు చాలా తొందరగా పూర్తవుతాయి.